ఆంధ్రభూమి వినోదాన్యనోదాయ

ఆదివారం 8-1-1967

పిచ్చిబావ

ప్పాలో?"

చకచకా ముందుకు నడుస్తున్న పద్మజ వెనుతిరిగి చూచింది. స్నేహితురాళ్ళు నీతా, రమా, నవ్వుకుంటూ యిటే వస్తున్నారు.

పద్మా! ఏమిటే రుబ్బురాయిలాగా ఉండేదానివి యిలా రోకలిలాగయ్యావ్ అంది రమ నవ్వుతూ.

ఆరే! వాళ్ళకి మీరే పన్నబడ్డట్టుకన పడుతున్నారు. అంది పద్మజ.

అవును కానీ. పెద్ద ఆరితేరిందానిలాగా మాట్లాడుతున్నావ్. ఏమిటీ కథా?

ఏముంది మామూలే. తింటం—పడుకోవడం.

పద్మా! నేను జోక్‌కు అడగటం లేదు. నీరియస్‌గా నే అడుగుతున్నా. ఏమిటి సంగతులు? అంది రమ.

నీకు తెలీదు లేవోయ్! నీకుకూడా వెళ్ళయితే వేగాని తెలిసిరాదు.

ఏమిటోయ్. పెద్ద మాకు వెళ్ళికాక పోతే తెలియంది మహా నీకు వెళ్ళయితే తెలిసిందీ, అంది కొంటెగా నీత.

ఏయ్. కొంటె పిల్లా! నాదగ్గర కాదు కప్పగంతులేసేది. అత్తగారింట్లో, తెలిసిందా?

మహా తెలిసిందికానీ యిప్పుడున్నది మీ అమ్మగారింట్లో నేనా?

"ప్రస్తుతానికంతే" రమ ఆలోచిస్తోంది, కాలేజి అంతటిలో అంత చలాకీగా, కొంటె పిల్లగా పేరు తెచ్చుకున్నది

కథానిక

యూపడ్డేవా! అబ్బ! ఎంతలోకి మనుషు తెంతగా మారిపోతారు!

ఏయ్ రమా! పద్మకోగం నీకుకూడా పోకిందన్నమాట యింతలోకే, నీకే మరుందే? అంటూ ఒక్క టిచ్చుకుంది నీత రమ తలమీద,

ఆఁ.... ఆఁ... ఆఁ.... ఏమీలేదు నీవు మాట్లాడుతున్నావు కదా, అని వూరుకున్నా.

రమా! నాకు తెలుసు నువ్వు నా గురించేకదూ ఆలోచిస్తున్నది. సాయంకాలం మాయింటికి రా బాసంగతంతా చెప్తా.

అబ్బ! యేలా గ్రహించావోయ్! జ్యోతిష్యం కూడా నేర్చారన్నమాట మా అన్నయ్యగారు! అంది నీత పెద్దగా నవ్వుతూ.

సరేలే, తప్పకుండా వస్తారు కదూ రమా!

తప్పకుండా పద్మా! తప్పకుండా వస్తాం.

ఇదిగో మాయింటి అడ్రసు, అంటూ యిచ్చింది

"అయితే నే వెళ్లొస్తా"

"గుడ్‌లక్ - బై బై!"

* * * *

పద్మజ. నేనూ, నీతా. ముగ్గురం ఒకేకాలేజిలో బి.ఏ. వరకు కలిసి చదువుకున్నాం. మా అందరిలోకీ చలాకీ అయింది పద్మజ ఒక్కతే బి. ఏ. పూర్తి అయిన తర్వాత పద్మజకో పెళ్ళయింది. మా తాతయ్యగారికి ప్రమాదంగా వుందని తెలిగ్రాంవస్తే నేను, వూరు వెళ్ళాను కనుకనే నేను పద్మ పెళ్ళికి వెళ్ళలేక పోయాను. ఊరునుంచే పద్మకి మాత్రం కంగ్రాచు లేషన్స్ పంపించాను. తర్వాత దాని సంగతే తెలియలేదు. ఇప్పుడు చూస్తున్న పద్మకి అప్పటికాలపద్మకీ ఎంతోతేడా.

"రమా యింకా అలాగే కూర్చున్నావే! త్వరగా కానివ్వు." అంటూ తొందరచేసింది వస్తూవస్తూనే నీతి గుమ్మంలో అడుగు పెట్టిందో లేదో పెద్దగా అరుస్తూ కొంటెపిల్ల నీత. ఇద్దరం కలిసి పద్మా వాళ్ళయింటికి వెళ్లాం. మమ్మల్ని చూడగానే సంతోషంగా లోపలికి తీసుకు వెళ్ళింది కాఫీ-టిఫెన్ బలవంతంగా తినిపించింది.

"అమ్మా! వీళ్ళెవరో చూశావా?"

"నువ్వు చదువుకునేటప్పు డొచ్చేవాళ్లు పిల్లకదమ్మా" అంది పద్మతల్లి కామేశ్వరమ్మగారు. "అవునమ్మా! నీత.

రమాలు అప్పుడప్పుడు మనింటికి వస్తూవుండేవాళ్లు. నీకు జ్ఞాపకముందన్నమాట!"

"అయ్యో. లేకేమి తల్లీ! ఆ రోజులే పోయిగా దొర్లిపోయాయి. అంటూ కంటినీళ్లు పమిటె చెంగుతోవత్తుకుంది కామేశ్వరమ్మగారు.

"ఊరుకోవమ్మా. అన్నింటికీ మనం కర్తలమా? ఎలా జరిగేవి అలా జరుగుతూనే వుంటాయి. దానికి యెవరేమి చేయగలరు!" అంటూ "రమా! నీతా! రండోయ్ వాగదిలో కూర్చుందాం" అని ముందుకు దారి తీసింది.

"పద్మా! అవలుసంగ తేమిటో నాతో చెప్పవూ" అంటూ బుజ్జగిస్తూ అడిగింది రమ.

"నీముంది రమా. అంతా నాదురదృష్టం! మా అమ్మావాళ్ళు నాకు సరి పెడ్డ సంబంధాన్ని చూచినేశారు. చూడ్డానికి ఎలా కనిపిస్తే మాత్రమేం తెలుస్తుంది నీకా! నువ్వుమాత్రం పెళ్ళిలో చూడలేదూ?" అంది పద్మలో అవుతూ పద్మ.

"చూడడానికేముంది, చక్కగా వుంటారుగా?" అంది చిత్రంగా కళ్ళు తిప్పుతూ.

"చూడటానికిచక్కగా వేఉంటారు కానీ. లోపలున్నదంతా విషం రమా! కాలకూటవిషం!"

"అసలేమయిందే! తెమలనీ" అంటూ తొందర పెట్టింది రమ. "ఏముంది రమా! అన్నీ వున్నాయి కానీ?..... మనిషికి కావలసినదే సున్నా. ఆస్తా గుడు. జూదం, స్త్రీ వ్యసనం, యిలాంటివే. రమా! నువ్వు నమ్మవు కానీ. నా పెళ్ళయిన ఈ సంవత్సరంలో ఒక్క రాత్రి కూడా యింట్లో ఉండటం నేనెరుగను ఏమన్నా అంటే నా యిష్టం. ఉంటే ఉండు లేకపోతే పో! అంతే కానీ నా మీద అధికారం చలాయించాలని మాత్రం చూడకు. అంటారు. అదీ కాకపోతే కొట్టటం- యివే వారికి చేతైన పనులు. ఆయన దగ్గర నాకు విపమెత్తు గౌరవం కూడా లేదు. నిజంచెప్పాలంటే ఆ యింట్లో నాకన్నా పనివాళ్లే నయం.

"పద్మా, నీకు కూడా యిలాటి అన్యాయం జరుగుతుందని మాత్రం కలలో కూడా అనుకోలేదు!" అంది బాధగా రమ.

"ఎవరుమాత్రం అనుకున్నారు రమా! మనము అనుకున్నవే అనుకున్నట్లుగా జరిగితే యిక దేవుడెందుకు? దైవవూరు తెలుసు. మనం కేవలం మానవమాత్రులమేకదా!" అంది కూన్యంలోకిచూస్తూ.

"అయితే పద్మా. వారు యెంతవరకు చదివారేమిటి?"

"చదువుకేమీ తక్కువలేదే బి.యస్.సి. వరకు చదివారు. ఎంత చదివితే మాత్రం ఏమి లాభం. చదువుకు తగ్గ సంస్కారమేలేదు.! ఏమీ చదువుకోని వాళ్ళు బ్రతకడంలేదూ హాయిగా? .... మిమ్మల్ని నేను యివన్నీ చెప్పుకుని విచారపెడ్తున్నాను కదూ నా కష్టం నేనుమరచివుంటాను."

"పద్మా! అయితే మమ్మల్ని నువ్వు ఉద్ధరించేసుకున్న దింతేనా! మీరూ నేనూ అనేది నువ్వాలోచిస్తున్నావు కానీ. నీ వాలోచించడం లేదు. "కాకందరూ మా నమే" అంది రమ ఆవేశంగా. నాట తెలియదా రమా! మీకు నామీద యింత దయ. సానుభూతి ఉంది. అందుకే సంతోషం" అంది పద్మ లేని చిరునవ్వు తెచ్చుకుంటూ.

"మరయితే ఏమి నిశ్చయించుకున్నావు?"

"ఏముంది నిశ్చయించటానికి! నా బ్రతుకే నిశ్చయంగా లేనప్పుడు. ఏమి నిశ్చయించి మాత్రం ఏమి లాభం?"

"పద్మా! ఇలా డీలా అయిపోవడం స్త్రీలక్షణం కాదని నీకు వేరేచెప్పక్కరలేదు. కష్టాల్ని సంతోషంతో ఎదుర్కొవడం మానవ లక్షణం. కష్టాలు వచ్చిన వారందరూ నీలాగా నీరసించిపోతే భరించలేక ఒక నిర్ణయానికొస్తే. యిప్పటి కథాభా యింత ఉండేదేకాదు. ఒక్క సారాలోచించు నువ్వు! మీ అమ్మగారు వాళ్ళు నీకోసం మెంత కుళ్లిపోవున్నారో యోచించుకో! అవిడగారి కోరమైనా నువ్వు ఏతాగ్రమైనా చేయవలసిందే. ఆనిడగారికిసువ్వైధైర్యంచెప్పాలి కాని. నువ్వే యిలావుంటే కన్నతల్లి యింకెంత బాధతోకృశిస్తుందో ఆలోచించు."

"రమా! నిజంగా నీకు తెలిసినంత నాకు తెలియకపోయింది ఇన్నాళ్ళకీ. యీరోజు నాకు మనశ్శాంతి కలిగింది. నీలాగా నాకేమం, నా కుటుంబక్షేమం కోరి చెప్పేవాళ్ళు యింతమటుకు కనబడలేదు రమా! దైవ సాక్షిగా యిక నుంచి నేను బాధపడను. అమ్మను బాధపడనీయను. ఇదే యీరోజు నుంచీ నా నిర్ణయ ధ్యేయం. ధర్మం" అంటూ నెంగును లేచింది పద్మ సంతోషంతో.

"అంతకన్నా మాకు కావలసిందేముంది పద్మా! ....అయితే యికమే మెళ్లిపోదాం!"

"అప్పుడప్పు డొస్తూ ఉండండి. ఏమి నీతా! సరేనా?"

"ఓ! ఈసారి వచ్చినప్పుడు నీ పెట్టా వుంటావో చూడమా!" అంది నీత నవ్వుతూ.

స్నేహితురాళ్లిద్దరూ వెళ్లిపోయారు.

* * * *

"రమా! నిన్న నువ్వు పద్మతో మాట్లాడుతూ వున్నప్పుడు అదో లా వున్నా వెందుకు?" అంది యేదోసాధించి తెలుసుకున్నట్టుగా నీత.

"ఎలా వున్నాను. బాగానే వున్నానుగా?"

"కాదు, నా దగ్గర దాస్తున్నావు. పద్మతగ్గర మాట్లాడుతున్నప్పుడు ఎంతో అనుభవమున్న దానిలాగా మాట్లాడేశావు."

"ఓ! అదా. నిజమే చాలా అనుభవము- అది మా యింట్లోనించి నేర్చుకున్నదే!"

"అంటే?"

"మా అక్కయ్యగురించి"

"ఏమిటది?"

"అదొక పెద్దగాథ"

"మరి నాకు తెలియకూడనిదా?"

"చెప్పకూడదని కాదు గానీ అనవసరంగా యెందుకని జరిగిందానిని తిరిగి త్రవ్వుకుని విచారపడడం"

"పరవాలేదు గానీ చెప్పు వింటాను"

"అయితే వినడానికి సిద్ధమేనా?"

"ఓ. కే. రడీ!" అంటూ ఎలెంటన్‌లో కూర్చుంది గ్రుడ్లు మిటకరించి చూస్తూ.

"మా అక్కయ్య తెలుసుకదూ నీకు"....ప్రారంభోత్సవం చేసింది రమ.

అవును తెలుసుగా! చాలారోజులిక్కడే వుండేదిగా? నెలరోజుల ముందే వెళ్ళిపోయింది. మీ అక్క మాలతి అప్పట్లోనే నిన్నడుగుదామనుకున్నా గాని. నీవేమన్నా అనుకుంటావని అడుగలేదు."

"సరే విను, మా అక్కయ్యకు పెళ్ళి అయి వెళ్లయింది"

* * * *

మా అక్కయ్యకు పెళ్ళి చేయాలని మా నాన్నగారు, మా యిద్దరు బాబాయిలు చాలా గట్టి ప్రయత్నాలు చేశారు మా పెద్దబాబాయిగారికి తెలిసి నాయనోళ్లరు (మాకు దూరంచుట్టాలు) విశ్వనాథంగారని పెద్ద పేరుగలవాయరు. ఆయనగారికి ఒక తమ్ముడున్నాడు. పేరు రమ. యం.ఏ. చదివాడు. చాలా అందంగా వుంటాడు. బొంబాయిలో ఉద్యోగంచేస్తున్నాడట. మా అక్కయ్య సామాన్యంగా మా పెద్ద బాబాయిగారి దగ్గరే వుంటూవుండేది. మా అక్కయ్యంటే ఆయనగారికి అమిత ప్రేమ ఆ ప్పుడప్పుడు మా బాబాయిగారింటికి వస్తూ పోతూ వుండేవారు విశ్వనాథంగారు. మాఅక్కయ్యను ఆ ఇంట్లో చూచింతర్వాత. తన తమ్మునిచ్చి చేయమోవాలని వారి మనసు మారోకల్గింది. బాగా యింత వున్న వాళ్లు. వాళ్ళింట్లో వాళ్ళకు కూడా యీ అంగీకారమే కుదిరిన ఫలితంగా విశ్వనాథంగారు తరచుగా వస్తూ వుండే వారల్లా నిత్యం విధిగా బాబాయి గారింటికి రావడం మొదలైంది. వాళ్ళకి కూరగాయల తోటలూ, ఆవులూ ఉండేవి. అంచాత నిత్యమూ కూరగాయలూ, ఆవు పెరుగు పంపిస్తూ వుండేవారు. ఎందుకండీ మీకీ శ్రమ. అని మా బాబాయి గారంటే, దీనికే యింతశ్రమ అంటే ఎలాగండీ? మన మందరం ఒక యింటి వాళ్ళం కావాలనుకున్నామై తిమి"అని ఏదో మర్మంగా మాట్లాడుతూండేవారు. ఉన్నట్టుండి ఓ రోజు మా బాబాయిగారి దగ్గర మా అక్కయ్య పెళ్లి విషయం కదిపారు. పెళ్లికొడుకుని చూశారు. గనుక, ఆ విషయం వివులంగా మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు మా బాబాయిగారు. నువ్వు చూచి తృప్తిపడ్డ తర్వాత. మేముచూడ నివలందేముందని నాన్నగారు జబాబు వ్రాశారు. అప్పటినుండీ మా యింటికి లాకపోకలు అధిక మయ్యాయి.

విశ్వనాథం గారికి పది సంవత్సరాల కూతురుంది. ఆ అమ్మాయి యెప్పుడూ. నాన్నా! నాకు కాబోయే పిన్ని ఎలా వుంటుందని ప్రాణం తిన్తూ వుంటుందట? ఇవే మాటలు రోజూ ఆ యన వల్లెవేస్తూ వుండేవారు. ఓ రోజు మా బాబాయి గారితో. ఏమండీ! ఒకసారి మీ అమ్మాయిని మాయింటికి తీసుకు వెళ్తాను. అనడిగారు. బాబాయిగారు సరేనని మా అక్కయ్యతో మా నాయనమ్మను కూడా పంపించారు. మా అక్కయ్య వాళ్ళు వెళ్లేటప్పటికి కాలో యే అత్తగారు సాదరంగా అక్కయ్య చేయి పట్టుకుని లోపలికి తీసుకువెళ్ళింది. అమ్మో! నా కోడలికి దిష్టి తగుల్తుందని అరవీశెడు మెరపకాయలు దిష్టితీసింది. మామగారు ఎంతో మురిసిపోయారు. జానగారు ముసి ముసి నవ్వులు చిందించుకున్నారు. విశ్వనాథం గారి అమ్మాయి యిల్లింతా ఒకటైపోయి మాపిన్ని వచ్చింది! మా పిన్ని వచ్చింది!! అంటూ చిందులు తొక్కటం మొదలెట్టింది. ఆరోజు ఒక మదిసం. ఆ పాయంకాలం ఐయలు దేరారు అక్కయ్య. నాయనమ్మగారు. ఒక్క రోజు ఉండవలసిందని ఎంతో ప్రతిమాలారు కానీ మా నాయనమ్మ గారి సందర్భ లాతురంతో బయటపడ్డారు. ఇంకా ఎన్నాళ్ళక్కడ వుంటుందిలే? వేడో రేపో మనింటికే కోడలై రావలశిందేగా!అని సంతోషాన్ని బయటపెట్టారు మామగారు అత్తగారితో ఇలాగే వాళ్ళ రాకపోకలుఅధికమైనాయి. నేను దసరా శలవులకి మా పెద్దబాబాయిగారి వూరు వెళ్లాను. అప్పుడు నాకు కాబోయే పిన్ని నాయనోళ్లరు (మాకు దూరంచుట్టాలు) విశ్వనాథంగారని పెద్ద పేరుగలవాయరు. ఆయనగారికి ఒక తమ్ముడున్నాడు. పేరు రమ. యం.ఏ. చదివాడు. చాలా అందంగా వుంటాడు. బొంబాయిలో ఉద్యోగంచేస్తున్నాడట. మా అక్కయ్య సామాన్యంగా మా పెద్ద బాబాయిగారి దగ్గరే వుంటూవుండేది. మా అక్కయ్యంటే ఆయనగారికి అమిత ప్రేమ ఆ ప్పుడప్పుడు మా బాబాయిగారింటికి వస్తూ పోతూ వుండేవారు విశ్వనాథంగారు. మాఅక్కయ్యను ఆ ఇంట్లో చూచింతర్వాత. తన తమ్మునిచ్చి చేయమోవాలని వారి మనసు మారోకల్గింది. బాగా యింత వున్న వాళ్లు. వాళ్ళింట్లో వాళ్ళకు కూడా యీ అంగీకారమే కుదిరిన ఫలితంగా విశ్వనాథంగారు తరచుగా వస్తూ వుండే వారల్లా నిత్యం విధిగా బాబాయి గారింటికి రావడం మొదలైంది. వాళ్ళకి కూరగాయల తోటలూ, ఆవులూ ఉండేవి. అంచాత నిత్యమూ కూరగాయలూ, ఆవు పెరుగు పంపిస్తూ వుండేవారు. ఎందుకండీ మీకీ శ్రమ. అని మా బాబాయి గారంటే, దీనికే యింతశ్రమ అంటే ఎలాగండీ? మన మందరం ఒక యింటి వాళ్ళం కావాలనుకున్నామై తిమి"అని ఏదో మర్మంగా మాట్లాడుతూండేవారు. ఉన్నట్టుండి ఓ రోజు మా బాబాయిగారి దగ్గర మా అక్కయ్య పెళ్లి విషయం కదిపారు. పెళ్లికొడుకుని చూశారు. గనుక, ఆ విషయం వివులంగా మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు మా బాబాయిగారు. నువ్వు చూచి తృప్తిపడ్డ తర్వాత. మేముచూడ నివలందేముందని నాన్నగారు జబాబు వ్రాశారు. అప్పటినుండీ మా యింటికి లాకపోకలు అధిక మయ్యాయి.

విశ్వనాథం గారికి పది సంవత్సరాల కూతురుంది. ఆ అమ్మాయి యెప్పుడూ. నాన్నా! నాకు కాబోయే పిన్ని ఎలా వుంటుందని ప్రాణం తిన్తూ వుంటుందట? ఇవే మాటలు రోజూ ఆ యన వల్లెవేస్తూ వుండేవారు. ఓ రోజు మా బాబాయి గారితో. ఏమండీ! ఒకసారి మీ అమ్మాయిని మాయింటికి తీసుకు వెళ్తాను. అనడిగారు. బాబాయిగారు సరేనని మా అక్కయ్యతో మా నాయనమ్మను కూడా పంపించారు. మా అక్కయ్య వాళ్ళు వెళ్లేటప్పటికి కాలో యే అత్తగారు సాదరంగా అక్కయ్య చేయి పట్టుకుని లోపలికి తీసుకువెళ్ళింది. అమ్మో! నా కోడలికి దిష్టి తగుల్తుందని అరవీశెడు మెరపకాయలు దిష్టితీసింది. మామగారు ఎంతో మురిసిపోయారు. జానగారు ముసి ముసి నవ్వులు చిందించుకున్నారు. విశ్వనాథం గారి అమ్మాయి యిల్లింతా ఒకటైపోయి మాపిన్ని వచ్చింది! మా పిన్ని వచ్చింది!! అంటూ చిందులు తొక్కటం మొదలెట్టింది. ఆరోజు ఒక మదిసం. ఆ పాయంకాలం ఐయలు దేరారు అక్కయ్య. నాయనమ్మగారు. ఒక్క రోజు ఉండవలసిందని ఎంతో ప్రతిమాలారు కానీ మా నాయనమ్మ గారి సందర్భ లాతురంతో బయటపడ్డారు. ఇంకా ఎన్నాళ్ళక్కడ వుంటుందిలే? వేడో రేపో మనింటికే కోడలై రావలశిందేగా!అని సంతోషాన్ని బయటపెట్టారు మామగారు అత్తగారితో ఇలాగే వాళ్ళ రాకపోకలుఅధికమైనాయి. నేను దసరా శలవులకి మా పెద్దబాబాయిగారి వూరు వెళ్లాను. అప్పుడు నాకు కాబోయే పిన్ని నాయనోళ్లరు (మాకు దూరంచుట్టాలు) విశ్వనాథంగారని పెద్ద పేరుగలవాయరు. ఆయనగారికి ఒక తమ్ముడున్నాడు. పేరు రమ. యం.ఏ. చదివాడు. చాలా అందంగా వుంటాడు. బొంబాయిలో ఉద్యోగంచేస్తున్నాడట. మా అక్కయ్య సామాన్యంగా మా పెద్ద బాబాయిగారి దగ్గరే వుంటూవుండేది. మా అక్కయ్యంటే ఆయనగారికి అమిత ప్రేమ ఆ ప్పుడప్పుడు మా బాబాయిగారింటికి వస్తూ పోతూ వుండేవారు విశ్వనాథంగారు. మాఅక్కయ్యను ఆ ఇంట్లో చూచింతర్వాత. తన తమ్మునిచ్చి చేయమోవాలని వారి మనసు మారోకల్గింది. బాగా యింత వున్న వాళ్లు. వాళ్ళింట్లో వాళ్ళకు కూడా యీ అంగీకారమే కుదిరిన ఫలితంగా విశ్వనాథంగారు తరచుగా వస్తూ వుండే వారల్లా నిత్యం విధిగా బాబాయి గారింటికి రావడం మొదలైంది. వాళ్ళకి కూరగాయల తోటలూ, ఆవులూ ఉండేవి. అంచాత నిత్యమూ కూరగాయలూ, ఆవు పెరుగు పంపిస్తూ వుండేవారు. ఎందుకండీ మీకీ శ్రమ. అని మా బాబాయి గారంటే, దీనికే యింతశ్రమ అంటే ఎలాగండీ? మన మందరం ఒక యింటి వాళ్ళం కావాలనుకున్నామై తిమి"అని ఏదో మర్మంగా మాట్లాడుతూండేవారు. ఉన్నట్టుండి ఓ రోజు మా బాబాయిగారి దగ్గర మా అక్కయ్య పెళ్లి విషయం కదిపారు. పెళ్లికొడుకుని చూశారు. గనుక, ఆ విషయం వివులంగా మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు మా బాబాయిగారు. నువ్వు చూచి తృప్తిపడ్డ తర్వాత. మేముచూడ నివలందేముందని నాన్నగారు జబాబు వ్రాశారు. అప్పటినుండీ మా యింటికి లాకపోకలు అధిక మయ్యాయి.

(మిగతా 4వ పేజీలో)

ఈశ్వరన్

లేకపోతే యిన్నిసార్లు పరీక్షకు ఎందుకు వెళ్లుతావు-" అన్నాడు తండ్రి. "గత సంవత్సరం కొద్దిలో లాజిక్ లో తప్పిపోయినాను. "సమర్థించుకోపోయినాడు ఆ మాటలకు అంతా నవ్వారు. "అందరి పిల్లలతో బాటు నీవుకూడా వెళ్ళి పరీక్ష ఫలితాలను గురించి ఆలోచించేం" తల్లి అన్నది. "అవసరంలేదు. నేను ప్యాస యితే వాళ్లే వచ్చి చెబుతారు. విరుడు నేను చూచా వా? ఆ సమయంలో సినిమా చూచాను, రెండు ఆటలు చూచాను." అన్నాడు.

బయటకు వెళ్ళుదామనుకొన్నాడు ఈశ్వరన్. బాత్‌రూము లోనికి పోయి నబ్బుతో ముఖము తుడుచుకొని, డ్రెస్సు వేసికొని, తల దువ్వుకొని ముస్తాబైనాడు. యిన్ని సార్లు తప్పినందుకు అంతా ఎగతాళి చేస్తున్న సంగతి అతనికి తెలుసు. అతడ్ని చూచి యింట్లో వారే గాకుండా. మొత్తం పట్టణంలోని వారంతా నేరి చేస్తున్న సంగతికూడా తెలుసు. నీటుగా బూటు, సూటు వేసికొనటం తనకు తగదని అంతా అనేవారు ఒక ఇడియట్ గా భావించేవారు. కాని ఈశ్వరన్ మాత్రం లెక్కచేసే వాడు కాదు. తీవిగా దర్జాగా సినిమాకు వెళ్లాడు. పైకిమాత్రం ఎంత పటాటోపంగా వున్నా, ధైర్యంగా వున్నా. లోన మాత్రం పేకుమూరే ఉన్నది. ఈ మూరైనా ప్యాసుకావాలని వెయ్యి దేవుళ్ళకు మ్రొక్కుకుంటున్నాడు. గుండెలు దడదడా కొట్టుకుంటున్నాయి. "అమ్మా ఈరాత్రి నేను భోజనానికి రాను." వెళ్ళుతూ అన్నాడు. "హోటల్లో తిని రెండు సినిమా ఆటలు చూచి వస్తాను." అని కూడ చెప్పాడు.

వినాయక్ రోడ్డుమంచి బయటపడి మార్కెటు రోడ్డు మీదకు వచ్చేసరికి, పిల్లలంతా గుంపులు గుంపులుగా కాలేజీ వైపు వెళ్ళుతున్నారు. "అందులో ఒకడు. "పరీక్ష ఫలితాలకోసం వస్తున్నావా?" అని ప్రశ్నించాడు.

"ఔను, ఔను, కాని నేను యిప్పుడు అర్జంటు పనిమీద పోతున్నాను."

"ఎక్కడికి?"

"సినిమాకు"

ఈ మాటలకు పిల్లలంతా నవ్వారు, "నీ ఫలితం నీకు తెలిసినట్లుగా ఉన్నదే"

"ఔను అందుకే సినిమాకు పోతున్నాను"

"నీ నెంబరు ఎంతా?"

"785" అంటూ వోటికి వచ్చిన నెంబరు చెప్పాడు.

"ఈసారి ఫస్టుక్లాసు వస్తుందిలే" అంటూ పిల్లలు వెళ్ళిపోయినారు.

ఈశ్వరన్ సినిమాకు వెళ్ళి వాల్లకాల తరగతిలో ఒక మూలగా కూర్చున్నాడు చూట్టూ చూచాడు. మొత్తం సినిమా హాలులో ఒక్క విద్యార్థిలేడు. రిజిట్రేషన్ కోసం పిల్లలంతా సెకెండ్ హౌసు దగ్గర నిరీక్షిస్తున్నారు. ఈశ్వరన్ దిగాలు పడ్డాడు, మనస్సులో చికాకు ఏర్పడినది

మూలం
ఆర్. కె. నారాయణ్
అనుకరణ
ఎన్. ఎన్. రావు

జీవితంమీద విసుగు జనించింది. అంతా వ్యర్థంగా భావించాడు.

ఆట ప్రారంభించారు. ఆ సినిమాలో తెలిసిన దేవతలందరూ కనుపించుతున్నారు. ఈశ్వరన్ రాజకీయాలలో పడ్డాడు. దైవాలు, దేవతల పోరాటాలను గురించి ఆలోచించసాగాడు. ఆ ఊహా ప్రపంచంలో తన్మయుడై పోయినాడు. ఒక అరగంట గడిచింది. ఆ సినిమాలో హీరోయిన్ ఒక చిన్న చెట్టు కొమ్మమీద కూర్చుని సంతోషాన్ని వెల్లడిస్తున్నది.

కిమ్మని పాట గానం చేస్తున్నది. అరగంటసేపు పాడింది. ఈశ్వరన్‌కు విసుగు పుట్టింది తిరిగి బుజ్జిలో ఆలోచనలు చెలరేగినాయి. నిరాశ. నిస్పృహ చెందుతున్నాడు. ఆ సినిమ జరిగిపోయిన తర్వాత యుద్ధం. కొటాట, స్మశాన వాటిక. నిప్పు మంటలు. పూలవర్షం చనిపోయిన మనుష్యులు తిరిగి బ్రతకటం మొదలగు సీనులన్నియు ఈశ్వరన్ మనస్సును ఆకర్షించినాయి. పరీక్ష ఫలితం సంగతి మరచిపోయి, ఆనందంలో పడ్డాడు.

సినిమా రాత్రి 12 గంటలకు పూర్తయినది. రెండో ఆటకు జనం గేట్ల ముందర గుమిగూడి వున్నారు. ఈశ్వరన్ సినిమా హాలు ఎదురుగా ఉన్న "ఆనందభవన్" హోటల్ కు వెళ్లాడు. ఆ హోటలు ప్రొప్రయిటరు తన స్నేహితుడు. లోంబాయి దేశస్తుడు. ఈశ్వరన్‌ను చూడగానే. "ఓ ఈశ్వర్ బాబూ ఈరోజు సినట్సు వచ్చాయి నీ సంగతి" అంటూ ఆప్యాయంగా అడిగాడు.

"ఈ సంవత్సరం నేను పరీక్షకు హాజరు కాలేదు."

"ఎందుకని, పరీక్ష ఫీజు కట్టావని అనుకున్నానే."

ఈశ్వరన్ నవ్వి, "నీవు చెప్పింది నిజమే. ఈరోజు సాయంత్రమే ఇంటర్ పరీక్ష వ్రాసివోనాను." అన్నాడు.

"బాగుంది. నీవు తెలివిగలవాడవోయి. నీవు హనుమంతుని ప్రార్థిస్తే, ఎప్పుడూ విజయం పొందుతావు. తర్వాత ఏమి చేస్తావు?"

"పై తరగతి చదువుతాను" కాఫీ ఫలహారం పూర్తి చేసికొని వెళ్ళుటకు లేచాడు. బిల్లు చెల్లించి బయటకు అడుగు పెడుతుండగా. "నీ విజయానికి డిన్నరు. పార్టీ యిచ్చే సందర్భంలో నన్ను గుర్తు పెట్టుకో" అన్నాడు హోటలు ప్రొప్రయిటరు తిరిగి ఈశ్వరన్ సినిమా టికెటు కొని లోనికి వెళ్లాడు. తిరిగి దేవుళ్ళు, దేవతలు తగాదాలు, కుతంత్రాలు సినిమాలో ప్రత్యేకమైనాయి. అందులో తన్మయుడైనాడు. స్క్రీనుమీద తన వయస్సంతటి పిల్లలు ఉల్లాసంగా ఆటలు, పాటలు పాడుతుంటే. "అక్కడ మీకు పరీక్షలు లేవనుకుంటాను" అని అనుకొన్నాడు. తానుకూడ అట్టి ప్రపంచంలో వుంటే బాగుంటుందనిపించింది.

తిరిగి సినిమాలో ఒక పిల్ల చెట్టు కొమ్మమీద కూర్చుని ఒయ్యారంగా పాడటం ప్రారంభించింది. ఈశ్వరన్‌కు విసుగు పుట్టింది. సినిమా యందు ఆశ్రద్ధ లావుపోయింది. మొదటి సారి గా హాలంతా గమనించాడు చీకటి. చీకటిగా వున్నది. పిల్లలంతా గ్రూపులు గ్రూపులుగా జేరి సంతోషంగా వున్నారు. వారంతా పరీక్షలో విజయం గాంచి నరదాగా సినిమాకు వచ్చారనే సంగతి ఈశ్వరన్‌కు తెలుసు. వారంతా తమలపాకు బీడాలు వేసికొని ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. దీపాలు పోగానే వారందరిదృష్టి తనమీద పడక తప్పదు. పరీక్ష ఫలితాన్ని గురించి అడక్కమానరు ఎగతాళి చేయక మానరు. ఆ బాధను తప్పించుకోటానికి పోల్లో మూలగా నక్కి కూర్చున్నాడు. ఈశ్వరన్. స్క్రీన్ వైపు చూచాడు. ఆ పిల్ల పాటపాడుతూనే వున్నది. యింకా యిరవది నిమిషాలన్నా పట్టుతుంది. విసుగుపుట్టి. అక్కడ వుండటం యిష్టంలేక నిపారిగా లేచి బయటపడ్డాడు ఆ పిల్లల నవ్వులు. ఆటలు, పాటలు తల్చుకుంటే ఈశ్వరన్‌కు జీవితం మీదే విరక్తిపుట్టింది. "పరీక్ష ప్యాసుగాని వాడ్ని నేను జీవించటానికి తగను" అనే ఆలోచనలో పడ్డాడు. ఆ ఆలోచన క్రమ క్రమంగా పెరిగి పెద్దదై అతని మనో వీధిలో స్థిర నివాసం ఏర్పర్చుకొన్నది. కష్టాలన్నింటికి అదొక్కటే మార్గం. చనిపోయి పరీక్ష లేని మరొక ప్రపంచానికి వెళ్లితే బాగుంటుంది. ఇక్కడ బాధల బందీకన్నా అదే స్వర్గంగా వుంటుంది. ఈ భావం అతనికి కొంత ఊరట కల్గించింది. హోటలుకు వెళ్లాడు. హోటలు యజమాని అప్పుడే వెళ్ళబోతున్నాడు. "ఈ సమయంలో మీకు యిబ్బంది కల్గించినందుకు నన్ను క్షమించండి వాకు కాగితం, పెన్సిలు అవసరంగా కావాలి. అర్జంటుగా ఒక విషయం వ్రాయాలి, కాగితం పెన్సిలు తీసికొన్న తర్వాత, తండ్రికి ఉత్తరం వ్రాసి. జాగ్రత్తగా తన లోపల కోటు జేబులో వుంచాడు.

పెన్సిలు ఇచ్చివేసి బయలుదేరాడు. నేను కోర్సురోడ్డు. కుడివైపక్క న మార్కెటు రోడ్డు, తర్వాత మడులు, మడులుగా తిరిగే సరయూనది. అందులో పడితే తన కష్టాలన్నీ గట్టెక్కుతాయి. "ఉత్తరం వున్న తనకోటును తీసి మెట్టుమీద పెట్టాలి"అనుకొన్నాడు ఈశ్వరన్.

నది ఒడ్డున నడిచాడు. మెట్లు ఉన్న చోటుకు వచ్చాడు. తొందరగా కోటును తీసివేసి మెట్లు దిగాడు, ఆశాశాన వున్నన క్షత్రాల వైపుచూస్తూ రెండు చేతులతో నమస్కరిస్తూ, "ఓ భగవాన్, నేను పదోసారికూడా పరీక్ష ప్యాసు కానప్పుడు, నేనుజీవించి ఈప్రపంచాన్ని అవమాన బర్చట మెందుకు?" అని ప్రార్థించాడు, అతనిపాదాలు నీటిలోకి వున్నవి. యూనివర్సిటీ బిల్డింగులు వైపు చూచాడు. అక్కడ ఒక దీపం వెలుగుతున్నది. అర్ధరాత్రి కావొస్తున్నది. అక్కడకు ఒక్కసారివెళ్ళి నోటీసుబోర్డు చూచివస్తే బాగుంటుందికదా. ఆరగంట పని ఎట్లాగో చనిపోవుటకు నిర్ణయించుకొన్నాడు. అట్టి సందర్భంలో పరీక్ష ఫలితాల బోర్డు చూచి భయపడటం ఎందుకు?

నీటిలోనుంచి బయటకు వచ్చి మెట్టు ఎక్కాడు. కోటును మెట్టుమీదనే వుంచాడు. ఎక్కడో పన్నెండు గంటలు కొట్టినట్టుగా వినిపించింది. నక్షత్రాలు మిణుకు మిణుకు మంటున్నాయి. నదీ ప్రవాహం శబ్దం చేసికొంటూ పరుగులు తిస్తున్నది. ఒడ్డున వున్న పొదలనుంచి వింత వింత కూతలు వినిపిస్తున్నాయి. చల్లనిగాలి తడిసిన అతని పాదాలకు తాకింది. గుండె ధైర్యంతో వెనెట్ ఆవరణలోనికి వచ్చాడు. "ఇక్కడ వాకేమీ భయంలేదు." అనుకొన్నాడు. అంతా నిశ్శబ్దంగా వున్నది. మెట్లదగ్గర వెలుగుతున్న బల్బు కాంతి మిన

(శివ పేజీ తరువాయి)

నా మాటయందు లక్ష్యమెవరికి!

అదే ఆఖరిరోజు.

వాళ్లుకూడా వచ్చి ఎంతగానో బ్రతిమాలారు. ఏదో యిప్పుడిప్పుడే ప్రారంభమైఉంటుందని, మంచి మందు యిస్తే అదే తగ్గిపోతుందని. నిర్ధి చెప్పుకు పోయారు. విశ్వనాథంగారు యీ మార్పుకు బాధపడుతూ ఎలాగైనా చెప్పి ఒప్పించాలనే నిశ్చయంతోనే ఎవరికైనా ఏడుపొస్తుంది. నాన్న, పెద్దబాబాయి, చిన్న బాబాయి మా నాయనమ్మ, అందరూసమావేశమయ్యారు వరండాలో 'ఏరా! ఏమంటావో చెప్పు' అని అడిగారు నాన్న పెద్ద బాబాయిని. "ఏమనేదే ముంది అన్నయ్యా! అతనికి రక్తపు పోటుందని తెలిసి కూడా ఎలా చేస్తాం. ఎవరు మాత్రం చూస్తూ చూస్తూ గోతిలో పడతారు?"

"ఏమమ్మా! నీ సలహా యేమిటి?"

"ఒకళ్ళు చెప్పేదే ముందిరా! నీకు తెలీదూ! బంగారంలాంటి పిల్లని చూసి చూసి అటువంటివాడి కిస్తామటరా! ఎప్పటికో తగ్గుతుందంటారు. ఎవరికి తెలుసు అసలు తగ్గుతుందో తగ్గదో! ఇది కాకపోతే యింకో సంబంధం!" అంటూ మొదలెట్టింది. తమ పార్టీకే ఓటు వెయ్యవలసిందిగా నమ్మించే పార్టీలీడర్ పోజులో. నామటుకు నాకా సంభాషణ ఏమీనచ్చలేదు, "ఏం, అక్కయ్య అంత అదృష్టవంతురాలైతే అతనికి తగ్గకూడదూ! తగ్గకపోతే దాని దురదృష్టం-దురదృష్టాన్ని ఎవరుమాత్రంతప్పించగలరు! ఎక్కడికిపోయినా అది మనన్ని వెదుక్కుంటూనే వస్తుందికదా!" అంక వాళ్ళ రామాయణం నాకు వినబుద్ధికాలేదు.

ఆ రోజు నుండి విశ్వనాథంగారు మా యింటికి రావటం మానేశారు. ఇంకా ఏమి పనుంటుందని పాపం. చాలా బాధపడ్డారు. అత్తగారు-మామగారుఅయితే మరిరు రఘు అయితే యింట్లో ఉండడమే కరువైపోయింది. మా నాన్న పెద్ద బాబాయిగార్లకయితే, రఘుకి తగ్గిపోవచ్చుననే నమ్మకంకొద్దిగా వుంది. కానీ మా నాయనమ్మ వాళ్ళ మాటే మార్చేసింది. తల్లి యెంతచెప్పితే అంతే యిక తిరుగులేదు. వాళ్ళిద్దరికి ఒకరోజు మా పెద్దబాబాయి రోడ్డువెంటవెళ్లుతూ వుంటే విశ్వనాథంగారి వంట మనిషి ఆటుపోతున్నాడు. సంగతు లేమిటో కనుక్కుంటామనుకుని బాబాయేఆయన్ని ఆపుచేశారు, "నమస్కారాలు బాబుగారూ!" "ఏమోయ్ యెవళ్ళూ రావడమే మానేశారు.యింతలో ఏమిమార్పు లొచ్చాయి"అంటూ అతన్ని కదిలించారు బాబాయిగారు. "ఏమిటోనండి బాబుగారూ, ఆ చిన్నబ్బాయి గారేమో యిబ్బుపట్టుకుండా బయటబయలేతిరుగుతూ ఉన్నారు యీమధ్య, అన్నట్లు జ్ఞాపకమొస్తుంది, ఆ యన గారేమో మీ అమ్మాయి గార్నే తప్ప యింకో పిల్లని చేసుకోవడం తనవల్ల కాదంటూ సత్యాగ్రహాలు మొదలు పెట్టారుట, సరిగా తిండికి కూడా రావడం లేదు, ఇట్లా వుందండి వాళ్ళింట్లో భాగోతం' అంటూ చెతులూ కాళ్ళూ అదే పనిగా త్రిప్పడం మొదలు పెట్టాడు. విషయాన్నంతా అర్థం చేసుకున్న బాబాయికి మనస్సులో చాలా బాధకల్గింది. "నేను కలిశానని మాత్రం వాళ్ళకు అంటించకు." అంటూ అతన్ని వదిలించుకున్నారు బాబాయిగారు.

* * *

మళ్ళీ ప్రారంభమయ్యాయి పెళ్ళి ప్రయత్నాలు మొదట్లో మాఅక్కయ్య తనకు పెళ్లేవద్దంటూ మొరాయించింది. అయినా మా అందరికీ పెద్ద తలకాయ ఉందిగా. మా నాయనమ్మ -ఈ అన్నకి యిక నీకళ్యాణం చూచేయోగం నాకు లేదనే! అనుకుంటూ అనుకుంటూ యిట్లాగే యేనిమిషానోళ్ళు మాస్తాను....అంటూ నా యనమ్మ లంకించుకుంది. ఇక భీష్మించుకుని లాభం లేదని తలకాయెగరేసింది మా అక్కయ్య.

మా బాబాయికి తెలిసిన ఒక కాలేజి లెక్చరర్‌తో యీప్రస్తావనచేస్తే.ఆయన గారు తనకొక సంబంధం తెలుసునని, వాళ్ళకు చాలా స్థితిఉందని చెప్పుకొచ్చారు. ఇద్దరన్నదమ్ములు, యిద్దరక్కచెల్లెళ్ళు, పెద్దాయన యం. బి. బి.యస్ డాక్టర్. రెండో ఆయన యస్.యస్.యల్.సి వరకు చదువుకున్నాడనీ, పెద్దాయనకు వెళ్ళయిందని నలుగురు కూతుళ్ళని, పోతే రెండో ఆయనకిప్పుడు వెళ్ళికావలసిఉందనీ.కావలిస్తే వెళ్ళి చూచుకోవచ్చునని చెప్పుతూ వాళ్ళ అడ్రస్ త్రానియిచ్చారా లెక్చరర్ గారు మాపెద్దబాబాయి మాతాన్నాగార్లు కలిసివెళ్లారు. బాగానే మర్యాదలు చేశారు. మీ అబ్బాయిని చూడామని వచ్చినట్లు మాతాన్నాగారుచెప్పగా, ఇప్పుడే ప్రక్క వూరు వెళ్లాడు. సాయంకాలం వరకు వస్తాడన్నారు.మళ్ళీపాపం సాయంకాలం వెళ్ళారు. చూచుకొన్నారు. ఆ దివ్యసుందర విగ్రహాన్ని నల్లగా,పెద్దపెద్ద కళ్ళూ పిచ్చిచూపులూ అదో రకమైనసడకళో యిట్లావచ్చినట్లే వచ్చి ఆటువైపుకు తుర్రుమన్నాడు. మాతాన్న బాబాయిలు దడుసుకున్నంత పనైంది. ఏమిటట్లా వున్నాడని అతని అన్నగారైన డాక్టర్నడిగితే, వాడికి క్రొత్త వాళ్ళని చూస్తే తగనిసిగ్గనీ, ఇంటికి అట్లా వెళ్ళిపోయాడనీ ఒక స్టుంటీ వేశాడు.బయటి కొచ్చిన తర్వాత "అన్నయ్యా!విడెకామనలుంటిలబ్బుడు! వీడు! వా నేకిల్ షాప్‌లో సైకిళ్ళు దుమ్ముతుడవటానికైనా పనికిగాడు. యిట్లాటి వాడివా అ లెక్చరర్ చూచి రమ్మని చెప్పాడ! బుద్ధి వుండనప్పుడు లేదూఅయనకు! ఏమి తగిలేని వాళ్ళ మనుకుని యీవెధవను చూపించాడ" అన్నాడు బాబాయి నాన్నగారితో ఖిలే కోపమొచ్చింది మా బాబాయికి. ఆ సాయంకాలమే ఆ లెక్చరర్ గార్ని కలుసుకుని ముందుగానే దుమ్ముదులిపారు. "అదిగాదండి! వాళ్ళు చెడ్డవాళ్ళయితే మీ అంతటివాళ్ళకు చెప్తానా!అతనికి చాలా తెలివి.ది. క్రొత్తవారిని చూస్తే భిడియము మాత్రమే. పోతే వాళ్ళకు అమితంగా ఆస్తిపాస్తులున్నట్టు అందరికీ తెలిసిన విషయమే. పైగా, ఎస్. ఎస్. ఎల్.సి కంటే చదువుకున్నాడుకూడాను. పెద్దలపట్ల చాలా గౌరవం కలవాడు. వాళ్ళయింట్లో వాళ్ళుకూడా చాలా మర్యాదస్థులు అంటూ బాబాయిని శాంత పరచారు.

వాళ్ళ మునలివాళ్ళకు ఒక గురువు వున్నాడు. ఆయన ఒలే అసాధ్యుడు ఆ సంగతి మాకు తెలియదు. ఆయన ఎంతటి ఘనకార్యాన్నయినా తృటిలో సాధించేస్తాడు. వాళ్ళ కేపనోయం కావలసినా ఆయనతో చెప్పుకుంటూ సాధించుకుంటూ ఉంటారు. ఇదీ వాళ్ళ వాటకం. మరి ఆయన ఏమి మంత్రతంత్రాలు ప్రయోగించాడో దైవానికే తెలియాలిగాని మా యింట్లో వాళ్లందరూ అసంబద్ధవైపే మొగ్గుచూపుతున్నారు. మా నాయనమ్మకు ఏమి నూరిపోశారో కాని అంతటి అసాధ్యురాలు కూడా అటే తిరిగిపోయింది. బహుశా పెద్ద ఆస్తికి అధికారురాలు తనమనుమరాలవుతుందని వూహించుకున్నదో ఏమో! నేను శలవులయింతర్వాత హైదరాబాద్‌కు తిరిగివచ్చేశాను. నేను అవన్నీ చూడను కూడా చూడలేదు. కనీసం అక్కయ్య అన్నీ చూచుకుంటే కాని నేను చివరకు మా బావగారిని కూడా చూడనేలేదు. పెళ్ళి చూపుల్లో తనకు కాబోయే పెనిమిటిని చూచి మా అక్కయ్య కూడా యిక్కడికి వచ్చేసింది. వచ్చేటప్పుడు బావగారి ఫోటో తీసుకొచ్చింది. ఫోటో చూచిన తర్వాతనాకెంతపనిచేస్తుందోచెప్పలేను. కాకి ముక్కుకుదోడ్డ పండులా వుంటుందేమోవాళ్ల రాంపత్యజీవనమునిరుఖించానామటుకు నేనే అడిగాఅక్కయ్యను, నువ్వు బాగాచూచి యోచించే వప్పుకున్నావా!అని. "ఆఁచూశే వప్పుకున్నా" నంది. "ఏమీ, అంతగా నచ్చాడా?" అని నా మరోప్రశ్న. "ఆఁ..... పోనిద్దూ నచ్చినవాళ్ళను చేసుకున్నానాయేమిటి? అన్నిచూసి చేసుకుంటున్నా" అని అక్కయ్యంటే. అంతే కావచ్చు, అని నేను సరిపెట్టుకున్నా నాబాధను తెలియనీయకుండా. ఇంకేమవేదీ, అప్పటికే దాని మనస్సుకూడా తిరిగిపోయింది. ఆ గురువుగారి మంత్రతంత్రాలతో.ఇంకా ఏమి చెప్పినా లాభంలేదనుకున్నా.

* * * * *

శ్రీ వేంకటాచలపతి సమక్షంలో తిరుపతిలోనే వివాహం చేయాలనీ, అది వాళ్ళింట్లోకుటుంబాచారమనీ నమ్మించి, వాళ్ల మాటప్రకారమే తిరుపతిలో పెండ్లి చేసేశారు. నాకు వెళ్లబుద్ధికాక నేను వెళ్ళలేదు. మా అక్కను పెండ్లి సీటల మీద చూచే అదృష్టం నాకు కలగలేదు, అది నా దురదృష్టం. పెళ్లి ఘనంగానే జరిగిందట. మా అమ్మ చెప్పింది. పిచ్చి పిచ్చి చూపులు చూడడంమొదలు పెట్టాడుట. వాళ్ల వాళ్ళు అతనిని మా వాళ్లెదురుగా యెక్కువసేపుపుండనివ్వలేదట. వాళ్ల విషయాలు బయట పడిపోకూడదే వాళ్ళలో ఆ నాటకమంతా! ఈ పెళ్ళి తిరుపతిలో చేయటానికి కారణం వేరే వుందిట.ఇంటిదగ్గర చేస్తే ఎవరో ఒకరు వాళ్ల రహస్యాలు పరువు మర్యాదలు బయటపెడతారని ముందే జాగ్రత పడ్డారుట. ఇదీ తర్వాత తెలిసినభోగట్టా. పెళ్లప్పుడుకూడా సరిగ్గా కుదురుగా కూర్చోలేకపోయాడుట అతను. అతనిని పర్దిపెట్టాలని వాళ్లు చేసే ప్రయత్నాలు అమ్మో నాన్నా గ్రహించారు. అయినా చేసేదేముంది? అంతా అయిపోయింది.

తర్వాత అంతా యింటికివచ్చి గృహప్రవేశమయిన తర్వాత వాళ్లయింట్లో సత్యనారాయణస్వామివారి వ్రతమంటే నేను కూడా వెళ్లాను. అంత మటుకు చూడవేలేదు మా విచిత్ర బావగారి, వారి నిజస్వరూపాన్ని. ఫొటోలోనే అట్లా వుంటే, యిక విడప్పుడెట్లా వుంటాడో అనుకున్నా. వెళ్ళేసరికి కాలశ్యమైపోయింది. భోజనాలు మొదలైనై. రిజాదిగి మెట్లెక్కి పైకి వెళ్ళితలుపు తట్టా. ఇంతలో యెవరో తలుపు బార్లా తెరవాడు. ద్వారంలో నించి లోపల భోజనాలు చేస్తున్నవాళ్లు కనిపించారు. "ఏమండీ! కనబడడంలేదూ? లోపల భోజనాలు చేస్తూంటే తలుపులు బార్లా తెరుస్తారేం?" అన్నా కోపంగా. నే నన్న మాటలు అతనికి అర్థమయినాయో లేదో శివతాండవంలో పోజు పేశాడు గ్రుడ్లు తేలేయాత్నంతంగా మిటకరిస్తూ. అతను వడ్డనచేసే బాబతు వాడై వుంటాడనుకున్నా ఆయన విగ్రహాని చూచి. తరువాత నేను లోపలికి తలుపులు వెనుకనుంచి వేసుకుంటూ వెళ్ళా. మా అక్కయ్యను లోపలగదిలో అందరూచేరి అలంకరిస్తున్నారు. నన్ను చూచి అక్కయ్య, "ఏమే యింత ఆలస్యంగావచ్చా"వన్నది బావగారెక్కడని మెల్లగా అడిగా ఆదుర్దాని గుర్తుకుంటూ. ఇప్పుడు నువ్వునచినగదిలోనేవున్నాడన్నది. చూపించమంటే వైగతో చూపించింది. కానీ అతనెవరో వాడు నేను లోపలకు వెళ్ళేటప్పుడు తలుపులు బార్లా తెరిచి నా అగ్రహానికి గురైన మహానుభావుడే! "అతనా నా బావ!" కాకి తెలియకుండానే నా పెదిమలు కదిలినై మెల్లగా, పడువు వచ్చినంత పనైంది. ఇక ఏమనుకుంటే మాత్రమేమిలాభం. జరుగకూడనిదే జరిగిపోయింది.

* * * *

అమర్నాడు తెల్లవారు జామున అందరూ హడావిడిగా యెవరి పనుల మీద వారు తిరగటం మొదలుపెట్టారు. చూచేదురు కాలా ముచ్చటగా వుందారోజు. నాన్నా ముందే అక్కయ్యా అమ్మా నాన్నా తమ్ముళ్ళూ అంతా లేచారు. నేను అందరికన్నా ఆలస్యంగా అరున్నరకి లేశాను. నా కాయిలుక్రొత్తకనుక యేమిచేయాలో తోచడంలేదు. అక్కడ మా చెల్లెలు కనబడితే మెహందీ కడుక్కోవటానికి నీళ్ళూ, పేస్టూ, బ్రష్ ఎక్కడుందని అడిగాను. నా మాటలు విన్నారేమో మా బావగారు, లోపలికివెళ్ళి నాకు కావలిసినవి తెచ్చి యిచ్చారు. నాకు కొద్దిగా సంతోషమయింది మా బావగారు మంచివారని "థాంక్స్" అన్నా. నావంక గ్రుడ్లుతేలవేసూ చూచి వెళ్ళిపోయారు. ఆడపిల్ల అంటే భయమేమో అనుకుని పరిపుచ్చుకున్నా. ఆయనతేపివిసే నా వాళ్లమ్మగారు చెప్పి చేయిస్తున్నారు. ఆఖరి సంతానం గదూ! గారాబమేమో అనుకున్నా. ఆ మధ్యాహ్నం అందరూ అలిసిపోండడంవల్ల యెక్కడివాళ్ల క్కడ నడుములు వాల్చారు. నేనుమాత్రం ఒక గదిలో కూర్చుని పదోచదువుకు టున్నా ఇంతలో ప్రక్కగదిలోని రేడియో మోత యిలు వునాదిలోనవో ఎగిరిపోయేటట్లయింది. చిన్న పిల్లలవైనా సౌండ్ పెద్దదిచేశారేమో అనుకున్నా. ఇంతలో లోపలినుంచి యీ రేడియో సౌండ్‌కు మించిన అక్కయ్యత్తగారి పాలికేకనినపడ్డది. "ఒరేయ్. ఏమిటిరా సౌండ్ అంతపెద్దగా పెట్టావ్ ! నీ కెన్ని సార్లు చెప్పాలి ఒకసారి కుదురుగా కూర్చోమని." మైండ్ జాగాలేదేమో అనుకున్నా. ఇలాటి చిన్న చిన్న పొరపాట్లు ఎన్నో చూశాను. కానీ అక్కయ్యతో చెప్పలేదు బాధపడుతుందేమోఅని. పెద్దకోడలు చాలా మంచిది. పాపం! అవిడప్రాణ తినేస్తూ వుంటుందిట అత్తగారు. చూడడానికి ఎన్నో నీతులుచెప్పుదావిడ. నేనూ అవిడగారు చెప్పేదొరణిని ప్రవంచంలో యిలాంటివాళ్లుకూడా వుంటారు కాబోలనుకున్నా. ఆవిడ సలహాలే ధర్మప్రవాహాలేమనడే వాళ్ళ కాలంలో బావగారితో వదన్నా సంగతి మాట్లాడాలంటే ఎదుటికి వచ్చేవాళ్లు కాదుట. విషయాన్ని ఒక ఉత్తరంలోవ్రాసి వాళ్ళ బావగారి గదిలో పడేశాడట. బావగారు వచ్చిచూచుకుని దాసికి జబాబువ్రాశి మరుదలుగారి గదిలో ఉంచేశారట. బావగారిగొంతుక వినంగానే ఒంటిపిండా కొంగుకప్పుకునేదట. అంతకాని యిప్పుడేముందమ్మా యీ రోజుల్లో బావగారికీ, భర్తగారికీ భేధమేముంది? అంటూ సంగవాచి కబుర్లు ఏకరువు పెడుతూవుంటుంది. నా మటుకు, వాకు భరించేవుపచ్చేది. అక్కయ్య ఏమనుకుంటుందో అనిఅక్కడి నుంచి లేచిపోయేదాన్ని.

అనలు విషయాలు అన్నీ తర్వాత తెలిశాయి పెద్దకోడలు తల్లిద్వారా అమ్మకు, ఏమమ్మా! చూసిచూసి నీకు యీ దెయ్యాల కొంపే దొరకిందా! బంగారంలాంటి పిల్ల పీకపిసికేశారు !! ఒక్క నావిల్ల అనుభవిస్తోంది యమయాతనాలాలు !!! అంది ఒకరోజు ఆవిడ ఏమిటండీ. అసలుసంగతని అమ్మ గుచ్చి గుచ్చి అడగగా, "ఏముందమ్మా! అంతా అయిపోయింది. ఇప్పుడేమనుకుని ఏమి లాభం! అతనికి చిన్న ప్పటినుంచి పిచ్చి, అందుచేత చదువబ్బలేదు. అన్న బావిడ, మరి యస్.యస్-యల్. సి చదివాడని చెప్పుకొచ్చేరే ! అని మా అమ్మ అంటే. "అవ్వే ! అవన్నీ ఒకి అబద్ధాలండీ. లేకపోతే అతనికి పెండెట్లూ అవుతుందిచెప్పండి మీరు మోసంలోపడ్డారు ఓపారి నా కూతురు ఏదో అందిట ఆ అబ్బాయిని, అంతట దాన్ని పట్టుకుని ఏవేవో నోటికివచ్చిన బూతులు తిట్టి, కొట్టటానికికూడా సిద్ధమయ్యాడుట ఆ నిశీపరాయుడు. అప్పుడు వాళ్లమ్మ మధ్య కల్పించుకుని. వాడికేమీ తెలియదు, వాడు ఒకి పిచ్చివాడు. అంటూ పర్దిఁదిట అతనికి పిచ్చి అని ఆ పేటలో తెలియనివాళ్ళులేరట. అందుకే గుట్టు చప్పిడిగా ఎవ్వరికీ తెలియకుండా తిరుపతిలోనే దైవసన్నిధిలో పెళ్లిళ్ళూ పేరంటాలూ చెయ్యడం వాళ్ల యింటి సాంప్రదాయమంటూ మీ పిల్లని గొంతు కోశారు, కారణం యిక్కడనే అయితే యెవరన్నా మధ్యలో పుడక వేయగలరని, అంటూ అన్ని విషయాలు అద్దంలో మొఖం కనబడ్డట్టు బయటపెట్టింది.

మొదట్లో అత్తగారు అక్కయ్యని బాగానేచూసేది. మూడు నెలలతర్వాత పెద్ద కోడలుతో సమానమైపోయింది. అక్కయ్యమకూడాఎన్ని కష్టాలు పెట్టాలో అన్ని పెట్టింది. ఎప్పుడన్నా అత్తగారి మెంట బయటకు పోయినప్పుడు యెవరైనా, ఎవరమ్మా యీ అమ్మాయి! "ఆఁ....ఏమిటీ! ఇంతచక్కని పిల్ల పీచ్చబ్బాయినిచేసుకుంది?" అనేవాళ్లుట యితర ముత్తైదులు బుగ్గలు నొక్కుకుంటూ. ఎట్లాగో వాళ్ళ మధ్యనుంచి తప్పించుకుని యింతలపడేది. తన కూతుళ్లంటే తనకెంత ప్రేమో యితరుల పిల్లలుకూడా వాళ్లకంతప్రేమ అని ఆలోచించేదావిడ. ఏదన్నా పండగ వచ్చిన వస్తే నెలరోజులకుముందే కూతుళ్లకు నగలూ. చీరలూ పార్శిళ్ళుపంపేది కాని కోడళ్ళు యెట్లావున్నా ఆమెనిజమనుకు కోరికలు గడపాలి.....

"ప్రకృతిసిద్ధ గుణములు సజ్జనాళి" చంద్రికలో నీతి పద్యము లక్ష్మణ కవిగారి వాక్యము, మానవుని మనః ప్రవృత్తి ప్రకృతి ప్రవృత్తితో మిళితమైనకళాపూర్ణము. అయ్యది ఆకట్టుకోయనేకాదు. సర్వజనామోదము. అక్కకళాకారుడేకాదు. ఒక విద్యాపేత్తయేకాదుమరియు యితర మానవుడై నా ప్రకృతిశోభి నేత్రానందముగా గోచరమైనపుడు వాని మానసమునందు సుఖాతీత రంగతుడగుట మానవ స్వభావము యొక్క ప్రవృత్తిగా తోరుతలో సమసి మసకెలును.

కవిత్వముగాని, కథా రచనగాని వ్యాస రచనయేగాని ప్రకృతియొక్క నిడు గర్భములోనుండి జనించి దాని ప్రతిరూపములో స్వభావ స్వరూపములను చిత్రించుకొనుటలో అతిశయోక్తి కానరాదు. కాని యిది కవులకుగాని కథలకుగాని, వ్యాసరచయితలకుగాని ఎంత మందికి స్వతసిద్ధమై వారి అనుభవరీతులలో స్వభావ స్వరూప జనితమై రచనలుచున్నదో అను విషయము చాలా ప్రధానమైనది. పరిశీలించి చూచినచో పరదేశపు కవులకును మాతృదేశ కవితా రచయితలకును గల భారతమ్య మిదియేమోనని భావించుచున్నాను

ప్రకృతి సిద్ధమైన కథ, వ్యాస రచనావళి

ఒక్కొక్కప్పుడు మనది స్వియ నిర్మాణమునకన్న అనుసరణీయత ఎక్కువదియేమో అనికూడ చెప్పునలసి వస్తున్నది. అనుసరణలోకూడ రచయిత యొక్క నిజ స్వభావ పూరితమైన నిర్మాణాత్మక రచన కానరాదు ఆంధ్ర రచన ఉన్నత ప్రమాణములను పొందలేక పోవుచున్నదేమో అనికూడ అనుకోవలసిన వస్తున్నది.

అనుసరణ అంత సులభము కాదు.అదిలాల కష్టతరమైనది అయినను సుప్రసిద్ధ ఆంగ్ల రచయిత అయిన స్టీవెన్‌సన్ అతని యొక్క వ్యాసములలో వ్రాసియున్నారు. కాని తొలిదశలలో కవులు, రచయితలు, కథకులు మరెవ్వరైనను వారి పూర్వుల నమసరించుటలో ప్రయత్నములు సల్పి సంపూర్ణ విజయమును పొందలేక విఫలురగుటగూడ కద్దు. పై కవియే

సాంబశివ

కొన్నిచోట్ల తను వ్రాసుకొన్న కొన్ని వ్యాసములు తనే మెచ్చుకోకపోవుట కూడ సంభవించినది అని వ్రాసుకొన్నారు.

ఎమ్మవు నాకారము చేసుకొని దాని పరిసర ప్రాంగణముల నన్నింటిని పోషించి తీర్చిదిద్దుటలోను ఆ వస్తువు యొక్క ప్రధాన పాత్ర, ఆ పాత్రను ప్రధాన స్థానమునందలంకరించి అద్దానిని సహకార పాత్రధారణతో సహకరింపజేయుచు. రెండింటిని సమన్వయ పోషణతో ముందంజ వేయించుచూ తీసుకొనిపోవుటలోనే రచయిత యొక్క నేర్పరితనము. నిర్మాణాత్మక సంకల్పము ప్రస్ఫుటమవుతుంది.

ఆలోచనలు కేవలము అలంకార పూరితములుగా కాక నిర్మాణాత్మకములై ప్రత్యక్షతలో నిగూఢమై నిక్షిప్తమై యున్న మధురాతిమధుర భావములను వెలికితీయుటయే కవియొక్క రచయితయొక్క పరిశీలనాశక్తిగుణమగును. ఇట్టివాడు పరిశోధకుడుగా పరిగణింపబడును పరిశోధించు వస్తువు ప్రకృతియందు నిక్షిప్తమై యుండుటచే నిశ్చలతతో నిండుకుండవలె శాంతరీతిలో యుండును మానవుని మనకారాదు హితుడై అట్టిదానిని శోధించబడునపుడు ఆ మానవుడు ఉత్తముడైన పురుషుడుగా సుతిరస్కరించుచున్నాడు.

పదార్థ శిల్పానాశాస్త్రజ్ఞులు వస్తు పరిజ్ఞాన సంపన్నులుగూడ ప్రకృతికుండి పరిశోధనలతో కనుగొని ప్రపంచమునకు మనస్సు యొక్క వేదికతిని నిరూపించగల్గుచున్నారు. అతిదుర్గమ ప్రపంచములో వస్తుపదార్థము యొక్క పరిజ్ఞాన పరావేష్టితనుకూడ సహజ క్రియతో స్వస్థిత్వంలోని వస్తుప్రాముఖ్యతను, ప్రాధాన్యమును గూడ తోటి మానవులకు తెలియజేయుచున్నారు. అదియేమోనో ఉత్తమ మానవుడు. సామాన్య మానవునకు జేయు సహాయము.

ప్రపంచస్థ సంఘంలో ఒక మానవుని సహాయము మరొక మానవునకు ప్రత్యక్ష రూపములోనో లేక పరోక్ష రూపములోనో తప్పక అభిచయుచుండుట ఎల్లరకు విదితమేగదా.కాలికి ప్రతిక్షణ లేక నిర్లిప్తమైనసహాయము ఏ రూపములో ఎలా జరుగుచున్నది అనువిషయము కొంచెము రహస్యముగానేయుండుటకూడ మనకు తెలిసిన విషయము. ఇది తన్నుతాను తెలుసుకొని ఆత్మపరిశీలన గావించుకొనుటలో వ్యక్తిగత సత్యప్రవృత్తులు సూక్ష్మదృష్టితో పరికించుకొనినపుడు తన పురోగతిలో వస్తువిషయ పరిజ్ఞానము యొక్క సహోపకరణము ప్రస్ఫుటమగుచుండును.

ఈ భౌతిక సృష్టిలో సకల వస్తువులోనుండి మాత్రమే గాక అన్ని ప్రాణులనుండి కూడ మానవప్రాణి గ్రహించి నేర్చుకొను విషయజ్ఞానము అనివార్యనీయము. సుప్రసిద్ధ ఆంగ్లకవిచే రచింపబడిన పద్యభాగమునందు పేనెట్రేగల జీవితము. పరిపాలన, క్రమశిక్షణ మొదలైన విషయజ్ఞానమునంతటిని మానవునకు ఒక ప్రత్యేక పరిశీలనా గుణపాఠముగా వ్రాయబడియున్నది. అట్లనే వీమల యొక్క గమన నీతిని పరిశీలించిన అవి రక్షకరము. క్రమశిక్షణాయుతమైన గమనమనితిగా మనకు బోధపడుచున్నది. కనుక మునందుగల విశ్వాసము. యజమాని యందు అది జూపు స్వామిభక్తి రాయి ణత మరియు త్యాగనిరతి మొదలైన గుణములకు మానవుడు తన పోటి మానవులకు గూడ కనుపరచలేడేమో అని అనిపిస్తుంది.దీనికి శాస్త్రాధారముగ అంగ్లమునందు నొక పద్యరచన గలదు.

ఈ విధముగ మానవుడు మేధాసంపన్నుడై వ్యక్తిచేసే ప్రతి కార్యము గూడ అ ఉత్తమశక్తి అను మేధశక్తి కలిగి పశుపక్ష్య అంతుపాణులలో గూడ ప్రకృతిమాత ఈశ్వరశక్తితో సృజింపజేసి కనుబరుచుట ఎంతో శ్లాఘనీయము. దీనికి ఉదాహరణము విస్తుశర్మచే రచింపబడిన పంచతంత్రమునకు తెనుగు అనువాదము 'నీతిచంద్రిక' శ్రీ పరవస్తు చిన్నయసూరిచే మిత్రలాభ, మిత్ర భేద, సంధి విగ్రహము అను చతుర్వధమాత్రికే చక్కగా కూర్చబడినది. వ్యంగ్యరచనగా పేర్కొనబడిన జోవాధస్ స్విఫ్ట్ యొక్క గలివర్ యాత్రలు అప్పటి బ్రిటీషు పరిపాలనకు వ్యంగ్యోపకరణమైనది. ఇందు అప్పటి విగ్గలు, టోరీలు మరియు అప్పటి నాగరికత, పరిపాలనా పద్ధతులు ఇత్యాది వలన అత్యల్పమ జాతికి చెందిన పరిపక్వత పొందని మానవ ప్రవృత్తులలో వున్న మానవులను సృష్టించి నిర్వచనములతో నిర్మాణింపబడినది. 'స్వర్గీయ సేవాయోగి స్వీయచరిత్ర'లోని భాగము నందు తను నివసించు జైలు గృహము నందు కటకములను పరిశీలించుచూ, వాటినిగురించి చక్కటి శైలిలో నిరుపమానముగ రూపొందింపబడినది. అంటే ప్రకృతి. ఋతువులైన వసంతము మరియు వేసవి ఇత్యాదివి పురస్కరించుకుని అచటి వృక్షములపై తిరిగి వర్షఋతు ప్రభావము ఏ విధముగా చెట్లను చిగురింపజేసి, నిర్లిప్తమై నిదురించుచున్న జీవశక్తిని ఋతుపవనముల స్పర్శ చే చైతన్యవంతము జేయుచున్నదో రమ్య

(మిగతా 5 వ పేజీలో)

భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనం: ప్రొఫెసర్ చెల్యాపేక్ అభిప్రాయాలు

1453 లో తురుష్కులు కాన్స్టాంటినోపుల్ ను వశంచేసుకున్న తరువాత, గ్రీకుపండితులు ఇటలీకి వలస పోయిన తరువాత రెండు శతాబ్దాలలో యూరప్ ఖండంలో వచ్చిన సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమంలో పాల్గొతగిన ఉద్యమం భారతదేశంలో ఎప్పుడు ప్రారంభమైంది అనే విషయం చాలా ఆసక్తికాయకమైనది, వివాదాస్పదమైనదికూడ. ఈ సమస్యపై భారతీయ పండితుల అభిప్రాయాలకూ భారత విద్యాధ్యయనంచేసే యూరపియన్ పండితుల అభిప్రాయాలకూ తేడా వుంది. సోవియట్ పండితుడూ, భారత విద్యాధ్యయనవేత్త అయిన ప్రొఫెసర్ చెల్యాపేక్ యీ సమస్యపై ప్రత్యేక పరిశోధన జరిపారు. దీనిపై ఆయన అభిప్రాయాలు, నిర్ణయాలు చాలా ఆసక్తికాయకంగా వున్నాయి.

ఈ సమస్యపై ఇటీవల ఢిల్లీలోని భారత అంతర్జాతీయ కేంద్రంలో ఆయన యిచ్చిన ఉపన్యాసంలో భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం మధ్యయుగంలో భక్తిఉద్యమంతో ప్రారంభమైందని తాముభావిస్తున్నట్టు చెప్పారు. "భారతీయ ప్రజలలో కలిగిన జాతీయ చైతన్యానికి మొదటి నిదర్శనం భక్తి ఉద్యమం" అని ఆయన అన్నారు.

అయినప్పటికీ, తమ అభిప్రాయాన్ని చెప్పడానికిముందు ఆయన, వివిధ భారతీయ పండితుల అభిప్రాయాలను క్లుప్తంగా వివరించారు. ప్రముఖ భారతీయ పండితులైన ఆచార్య హుమాయూన్ కబీర్, డాక్టర్ నాగేంద్రలాంటి వారు భారత సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం 19వ శతాబ్దంలోనే ప్రారంభమైందని అభిప్రాయ పడుతున్నారని చెప్పారు. "భారతదేశంపై యూరపియన్ సంస్కృతి యొక్క ప్రభావ ఫలితమే ఆ ఉద్యమం అని వారు భావిస్తున్నారు" అని ఆయన చెప్పారు. వేదాంతభావాల పునరుద్ధరణయే ఈ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి ముఖ్యకారణమని చేప్పేభారతీయ పండితులుకూడా కొందరున్నారు. డాక్టర్ రామ్‌ధారిసింగ్ దినకర్ ఈ వర్గానికి చెందినవారని చెల్యాపేవ్ పేర్కొన్నాడు. "భారతదేశం వలస, జానిసత్వం నుంచి విముక్తిపొందిన తరువాతనే దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం ప్రారంభమైంది"అని చెప్పేవారుకూడా కొందరున్నారు. ఉదాహరణకు డాక్టర్ ముల్కరాజ్ ఆనంద్ 1947 తరువాతనే భారత దేశంలో నిజమైన సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం ప్రారంభమైందని నమ్ముతున్నారు.

చైతన్యపూర్ణ భావాలు

భారతదేశ చరిత్రలో సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ కాలం ఏది అనే విషయమై వేరు వేరు అభిప్రాయాలున్నాయనేది స్పష్టమే. అయినప్పటికీ అనేక మధ్యయుగంలోనే ప్రారంభమైందనే వారితో ఆచార్య చెల్యాపేవ్ ఏకీభవిస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయాలను ఉదహరిస్తున్నారు 16-17శతాబ్దాలలో భారతీయ సాంస్కృతిక అభివృద్ధిని గురించి నెహ్రూ ఇలా వ్రాశారు: "ఆ కాలంలో గొప్ప మార్పులు వచ్చాయి. కళలు, శిల్పం మొదలైన సాంస్కృతిక రంగాలు పునరుజ్జీవనం పొందాయి. వాటికి కొత్త ఉత్సాహం వచ్చింది" మొట్టమొదటహిందూ-ముస్లిం సంస్కృతుల సంయోగంకలిగిందని, దానిప్రభావం భారతీయ జీవితపు అన్ని రంగాలలోనూ కనిపిస్తోందని నెహ్రూ అభిప్రాయం అని ఆచార్య చెల్యాపేవ్ అన్నారు.

భక్తి ఉద్యమం

మొగలు సామ్రాజ్యం నెలకొల్పబడి విస్తరించుతున్న ఆ కాలంలోనే ఉత్తర భారత దేశంలో భక్తిఉద్యమం వ్యాపించసాగిందని ఆ సోవియట్ పండితుడు పేర్కొన్నారు. ఈ భక్తి ఉద్యమం క్రమంగా భారత దేశపు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించింది. బ్రాహ్మణ